క్లుప్తంగా

కార్యకర్తల కృషి అభినందనీయం



మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

సూర్యాపేట : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేయడం అభినందనీయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంబీఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో సీపీఎం అభ్యర్థి ఓడినా, గెలిచినా ప్రజల కోసం నీతిగా, నిజాయితీగా పనిచేస్తాడని తెలిపారు. ఎన్నికల్లో సహకరించిన ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బందికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, మట్టిపల్లి సైదులు, వెంకటేశ్వర్లు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, కందాల శంకర్ రెడ్డి, శ్రీనివాస్, పులుసు సత్యం, ఉప్పలయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : మండల పరిధిలోని పసునూర్ ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కుంట రమేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 10వ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంగ్లిష్ మీడియంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ కోసం ఈ నెల 10 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 40 సీట్లు, బైపీసీలో 40సీట్లు, సీఈసీలో 40సీట్లు, ఎంఈసీ విభాగంలో 40సీట్ల చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం సెల్: 98489 38934 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మృతురాలికి నివాళి



నివాళులర్పిస్తున్న సూర్యాపేట జెడ్పీటీసీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వీఆర్ఏ మద్దూరి ఆనంద్ భార్య మద్దూరి సుగుణమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. దీంతో మృతురాలికి సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, చినతిరుమల్‌రావు, వాసుదేవరెడ్డి, కోటిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు నివాళులర్పించారు.


స్వర్ణప్రాసన ఔషధం పంపిణీ



స్వర్ణప్రాసన ఔషధం పంపిణీలో డాక్టర్ జకోటియా, చిన్నారులు

కోదాడరూరల్ : పిల్లలకు రోగ నిరోధక శక్తిని పెంచేందుకు స్వర్ణప్రాసన మందు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ సురేష్ జకోటియా అన్నారు. మంగళవారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని మండలంలోని తమ్మరలో గల ఆయుర్వేద వైద్యశాలలో వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 16 సంవత్సరాలలోపు పిల్లలకు స్వర్ణప్రాసన ఔషధాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. ఈ స్వర్ణప్రాసనాన్ని తీసుకోవడం ద్వారా చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు మానసిక వికాసం, పెరుగుదల బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంగవీటి భరత్‌చంద్ర, లక్ష్మీప్రసన్న, అనంతచక్రవర్తి, నిఖిల్, భరత్, నాగరాజు, భరత్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నడిగూడెంలో వర్షం



నడిగూడెంలోని బీసీ కాలనీలో రహదారిపై నిలిచిన వర్షపు నీరు

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారి, బీసీ, ఎస్సీ కాలనీలలోని వీధుల్లో వర్షపు నీరు నిలిచింది. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు.

తుంగతుర్తిలో తగ్గిన ఓటింగ్

- అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 13.57 శాతం తక్కువ
- ఆసక్తి చూపని ఇతర ప్రాంతాల ఓటర్లు



తిరుమలగిరిలో ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు

తిరుమలగిరి : భువనగిరి పార్లమెంటుకు సోమవారం జరిగిన పోలింగ్‌లో తుంగతుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 13.57 శాతం ఓటింగ్ తగ్గింది. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు ఓటు వేయడానికి పెద్దగా ఆసక్తి కనబరచలేదు. దీంతో చాలా చోట్ల మధ్యాహ్నం తరువాత పోలింగ్ బూత్‌లు ఖాళీగా కనపడ్డాయి. పార్లమెంటు ఎన్నికలకు పోటీ చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు కూడా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఓట్లు అడగకపోవడం, రవాణా, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో ఓటర్లు పెద్దగా ఆసక్తి కనబరచలేదని తెలుస్తోంది. సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో 2,59,265 మంది ఓటర్లు ఉండగా 1,92,005 మంది ఓటర్లు (74.06 శాతం మంది) ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 97288 మంది, మహిళలు 94713 మంది, ఇతరులు నలుగురు ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత నవంబర్ 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో 2,50,017 మంది ఓటర్లు ఉండగా 2,23,163 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 1,13,229 మంది ఉండగా మహిళలు 1,09,932 మంది ఇతరులు ఇద్దరు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 87.63 శాతం ఓటింగ్ నమోదయింది. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో భారీగా పోలింగ్ శాతం తగ్గింది. వేసవి కాలం కావడంతోపాటు దూర ప్రాంతాల్లో ఉన్న వారు పెద్దగా ఆసక్తి కనబరచలేదు.

మండలం	పార్లమెంటు పోలింగ్ శాతం	అసెంబ్లీ పోలింగ్ శాతం
మోత్కూరు	75.12	84.89
అడ్డగూడూరు	74.07	88.53
శాలిగౌరారం	73.20	86.93
నూతనకల్	73.39	87.70
మద్దిరాల	72.00	87.50
తుంగతుర్తి	73.25	86.80
నాగారం	71.89	87.08
జాజిరెడ్డిగూడెం	77.64	89.60
తిరుమలగిరి	75.69	89.01

పోలింగ్ శాతంలో జాజిరెడ్డిగూడెం టాప్

- తుంగతుర్తి నియోజకవర్గంలోనే అత్యధికంగా 77.64శాతం



అర్వపల్లిలో ఓటేసేందుకు బారులుదీరిన ఓటర్లు

అర్వపల్లి : భువనగిరి లోక్‌సభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో జాజిరెడ్డిగూడెం మండలంలో తుంగతుర్తి నియోజకవర్గంలోనే అత్యధికంగా 77.64 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 24,171 ఓటర్లకు గాను 18,766 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారిలో 9,461మంది పురుషులు, 9,305మంది స్త్రీలు ఉన్నారు. కాగా గ్రామాల వారీగా పరిశీలించినట్లయితే... ఉయ్యాలవాడలో 625మంది, జాజిరెడ్డిగూడెంలో 115వ బూత్ నందు 502మంది,116వ బూత్‌లో 478మంది, 117వ బూత్‌లో 662మంది, 118వ బూత్‌లో 521మంది, 119వ బూత్‌లో 651మంది, అర్వపల్లిలోని 120వ బూత్‌లో 740మంది, 121వ బూత్‌లో 691మంది, సీతారాంపురంలో 316మంది, రామన్నగూడెం 123వ బూత్‌లో 674మంది, 124వ బూత్‌లో 624మంది, కొత్తగూడెంలో 325మంది, పర్సాయపల్లి 126వ బూత్‌లో 648మంది, 127వ బూత్‌లో 574మంది, బొల్లంపల్లిలో 558మంది, కాసర్లపహాడ్ 129వ బూత్‌లో 585మంది, 130వ బూత్‌లో 690మంది, వేల్పుచర్లలో 332మంది, కుంచమర్తిలో 808మంది, అడివెంల 133వ బూత్‌లో 584మంది, 134వ బూత్‌లో 430మంది, తిమ్మాపురం 135వ బూత్‌లో 732మంది, 136వ బూత్‌లో 789మంది, 137వ బూత్‌లో 708మంది, కొమ్మాల 138వ బూత్‌లో 784మంది, 139వ బూత్‌లో 691మంది, కోమటిపల్లిలో 294మంది, సూర్యానాయక్‌తండాలో 633మంది, కోడూరు 142వ బూత్‌లో 480మంది, 143వ బూత్‌లో 631మంది, లోయపల్లి 144వ బూత్‌లో 457మంది, 145వ బూత్‌లో 549మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓటర్లు ఆయా బూత్‌లలో బారులుదీరగా మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పెద్దగా రాలేదు. మధ్యాహ్నం వరకే దాదాపు ఓట్లు పూర్తిగా పోలయ్యాయి. కాగా ఈసారి అర్వపల్లి, పర్సాయపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల నందు ఓటర్ల హెచ్చుతగ్గులను సరిచేసి అన్ని కేంద్రాల్లో ఓటర్లు సమానంగా ఉండేలా మార్చినట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు.

నత్తనడకన ధాన్యం కాంటాలు

- పాత సూర్యాపేట కొనుగోలు కేంద్రంలో నిర్వాహకుల నిర్లక్ష్యం
- రైతులకు రోజుల తరబడి నిరీక్షణ



పాతసూర్యాపేటలోని కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం రాశులు

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా యాసంగిలో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావొచ్చాయి. మండల వ్యాప్తంగా పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల అకాల వర్షాలు కురవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేశారు. అయితే అన్ని కొనుగోలు కేంద్రాల్లోనూ కాంటాలు పూర్తికాగా.. మండల పరిధిలోని పాతసూర్యాపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా కేంద్ర నిర్వాహకుల అసమర్థత, సమన్వయ లోపంతో కాంటాలు వేగంగా జరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అకాలు వర్షాలు పోగా... నాలుగైదు రోజుల పాటు వర్షసూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. దీనికితోడు వాతావరణం చల్లబడి మబ్బులు పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంటాలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

రఘువీర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయం

నడిగూడెం : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. మంగళవారం నడిగూడెం మండలంలోని రామాపురం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

వీల్ చైర్ అందజేత



వీల్‌చైర్ అందిస్తున్న ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం

నూతనకల్ : నూతనకల్ మండల కేంద్రంలోని నీలకంఠ ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం ఆర్థిక సహకారంతో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం వీల్ చైర్ బహూకరించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి కీసర అశితారెడ్డి మాట్లాడారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం దాతలు వీల్‌చైర్‌ను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం సభ్యులు భీమిడి యుద్ధంరెడ్డి, నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి మండలంలో 73.29శాతం పోలింగ్

తుంగతుర్తి : పార్లమెంట్ ఎన్నికల్లో తుంగతుర్తి మండలంలో 73.29 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలోని కాశీతండాలో అత్యధికంగా 84.49శాతం, అత్యల్పంగా తూర్పుగూడెంలో 67.15శాతం ఓట్లు నమోదయ్యాయి. గ్రామాల వారీగా పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్తగూడెంలో 73.55శాతం, కర్విరాలలో 75.36శాతం, అన్నారంలో 71.56శాతం, సంగెంలో 77.09శాతం, గుడితండాలో 81.42శాతం, కేశవాపురంలో 68.16శాతం, వెలుగుపల్లిలో 74.08శాతం, కాశీతండాలో 84.49శాతం, సింగారంతండాలో 82.31శాతం, బండరామారంలో 71.95శాతం, మంచతండాలో 78.23శాతం, తుంగతుర్తిలో 74.08శాతం, గానుగుబండలో 74.24శాతం, మానాపురంలో 77.41శాతం, ఏనెకుంటతండాలో 81.82శాతం, రావులపల్లిలో 72.62 శాతం, వెంపటిలో 68.69 శాతం, దేవునిగుట్టతండాలో 80.73శాతం, రామన్నగూడెంతండాలో 81.01 శాతం, తూర్పుగూడెంలో 67.15శాతం, గొట్టిపర్తిలో 69.23 శాతంగా పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 33,961 మంది ఓటర్లు ఉండగా వీరిలో 24,893మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు.

నాగారం మండలంలో ఇలా..

నాగారం : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగారంలో మండలంలో 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 24,246 మంది ఓటర్లు ఉండగా వీరిలో 17,430 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో 74.34శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో అత్యధికంగా నర్సింహులగూడెంలో 87.50శాతం, అత్యల్పంగా పసునూర్‌లో 63.92శాతం పోలింగ్ నమోదైంది. గ్రామాల వారీగా నమోదైన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.. వర్ధమానుకోటలో 69.49శాతం, నర్సింహులగూడెంలో 87.50శాతం, పేరబోయినగూడెంలో 82.99శాతం, నాగారంబంగ్లాలో 75.00 శాతం, మాచిరెడ్డిపల్లిలో 74.71శాతం, నాగారంలో 68.08 శాతం, డి.కొత్తపల్లిలో 76.24శాతం, పసునూర్‌లో 63.92శాతం, లక్ష్మాపురంలో 69.22శాతం, శాంతినగర్‌లో 71.83శాతం, పస్తాలలో 72.60 శాతం, ఫణిగిరిలో 75.41శాతం, మామిడిపల్లిలో 83.85 శాతం, ఈటూరులో 69.92శాతంగా పోలింగ్ నమోదైంది.

పదికేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి



కొనుగోళ్లు పూర్తయిన అర్వపల్లిలోని కేంద్రం

అర్వపల్లి : యాసంగి సీజన్‌కు గాను ప్రారంభించిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావస్తున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో సెర్ప్, పీఏసీఎస్, రైతు సంఘాల ఆధ్వర్యంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిలో 10 కేంద్రాల నందు కొనుగోళ్లు పూర్తి అయ్యాయి. సెర్ప్ కేంద్రాలు 7, పీఏసీఎస్1, రైతుసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2 కేంద్రాల్లో కొనుగోళ్లను పూర్తి చేశారు. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 3 లక్షల క్వింటాళ్లకు పైగానే ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మిగిలిన కేంద్రాల్లో కూడా కొనుగోళ్లు చివరి దశకు చేరాయని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, సెర్ప్ మండల ఏపీఎం వలిశెట్టి మల్లేష్ తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ఎప్పటికప్పుడు రైతులకు బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు.

పీఎంజేజేబీవై కింద రూ.2లక్షల బీమా చెక్కు



చెక్కును పంపిణీ చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్

తుంగతుర్తి : నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన నాతి యాదమ్మ తుంగతుర్తిలోని సహకార బ్యాంక్‌లో ఖాతాను కలిగి ఉండి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబీవై)లో చేరింది. అయితే ఇటీవల ఆమె అనారోగ్యంతో చనిపోవడంతో జేజేబీవై పథకం కింద రూ.2లక్షల ఇన్సూరెన్స్ మంజూరైంది. ఆ చెక్కును మంగళవారం మృతురాలి కుటుంబానికి డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, సహకార బ్యాంక్ సిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో సహకార బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



నూతనకల్ : మృతుడి కుటుంబానికి బియ్యం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన గోదల వీరమ్మ అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. దీంతో వైద్య ఖర్చుల కోసం గ్రామానికి చెందిన జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి మంగళవారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బసాయిలు ఇటీవల మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన పసుల రవి, కేతం మహేందర్‌లు 100కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రు, జలగం యోగానందం, పీఏసీఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న, పసుల అశోక్ యాదవ్, అనంతుల నాగలింగం, పసుల సుధాకర్, కొలిచల్మ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫైర్ స్టేషన్ ఏర్పాటయ్యేనా!

- తుంగతుర్తిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటును పట్టించుకోని అధికారులు
- అగ్ని ప్రమాదాలు జరిగితే సూర్యాపేటకు ఫోన్ చేయాల్సిందే..
- సకాలంలో చేరుకోని ఫైరింజన్
- ఇబ్బందుల్లో నియోజకవర్గ ప్రజలు



సూర్యాపేటలోని అగ్నిమాపక కేంద్రం

తుంగతుర్తి: 'పేరుగొప్ప ఊరు దిబ్బ' అన్న చందగా మారింది తుంగతుర్తి నియోజకవర్గం పరిస్థితి. నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నప్పటికీ ఒక్క ఫైర్‌స్టేషన్ కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వేసవిలో నియోజకర్గంలోని వివిధ గ్రామాల్లో జరిగిన అగ్ని ప్రమాదాల కారణంగా వేలాది గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. అలాగే రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండాలో విద్యుత్‌షాక్‌తో పూరిల్లు పూర్తిగా కాలిదగ్ధమైంది. అందుబాటులో ఫైర్‌స్టేషన్ ఉంటే కొంతవరకైనా నష్టం తప్పేది.

ఫైరింజన్ రావాలంటే సూర్యాపేట నుంచే..

నియోజకవర్గానికి సూర్యాపేట జిల్లా కేంద్రం 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీంతో ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు జిల్లా కేంద్రంలోని ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇస్తే అక్కడి నుంచి తుంగతుర్తికి రావాల్సి ఉంటుంది. దూరాభారం కావడంతో సూర్యాపేట నుంచి ఫైరింజన్ వచ్చేసరికి తీవ్ర నష్టం జరుగుతూనే ఉంది. ఇటీవల కాలంలో తుంగతుర్తి మండలం సంగెం, నాగారంలో అగ్ని ప్రమాదాలతో గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఆ సమయంలో ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా అది వచ్చేసరికి గడ్డివాములు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. తుంగతుర్తి పట్టణం మిగితా మండలాలకు మధ్యలో ఉండటంతో ఈ ప్రాంతంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే చుట్టుపక్క మండలాలకు అందుబాటులో ఉంటుందని, వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



నియోజకవర్గ కేంద్రంలో ఫైర్‌స్టేషన్ లేకపోవడంతో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతంలో ఎక్కడా ఫైర్‌స్టేషన్ లేకపోవడంతో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారించలేకపోతున్నాం. 40 కిలోమీటర్ల దూరం నుంచి ఫైరింజన్ తుంగతుర్తి ప్రాంతానికి వచ్చేసరికి అవిపూర్తిగా కాలిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుంగతుర్తిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి.

– బుర్ర శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి, అన్నారం

తాత్కాలిక భవనంలో పల్లె దవాఖాన



ఎస్సీహాస్టల్ భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన




శిథిలమైన ప్రస్తుత పల్లె దవాఖాన భవనం

- కొరవడిన కనీస వసతులు
- పక్కా భవనం నిర్మించాలని ప్రజల వేడుకోలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన భవనం పూర్తిగా శిథిలమై కూలేదశకు చేరింది. దీంతో దవాఖానను తాత్కాలికంగా గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఎస్సీహాస్టల్ వసతి గృహ భవనంలో నడిపిస్తున్నారు. కానీ ఆ భవనంలో వసతులు కొరవడి రోగులు ఇబ్బందులు పడుతున్నారు. శిథిలమైన భవనాన్ని తొలగించి కొత్తగా పల్లె దవాఖానకు సొంత భవనం నిర్మించాలని గ్రామస్తులు, వైద్య సిబ్బంది ఎప్పటి నుంచో ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. దాదాపు 5 వేల మంది ప్రజలకు ఈ పల్లె దవాఖాన ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. పల్లెదవాఖానకు ప్రతిరోజు 50 నుంచి 100 మంది వరకు ఓపీ వస్తుంటారు. కానీ తాత్కాలిక భవనంలో వసతులు లేక వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి వసతి, ఇతర ఏ సౌకర్యాలు లేక సరైన సేవలు అందని పరిస్థితి నెలకొంది. పల్లె దవాఖానకు పక్కా భవన నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.


సొంత భవనం నిర్మించాలి



మండలంలో పెద్ద గ్రామమైన జాజిరెడ్డిగూడెంలో పల్లె దవాఖానకు ఇంత వరకు సొంత భవనం లేదు. ప్రస్తుతం తాత్కాలికంగా దవాఖానను హాస్టల్ భవనం గదిలో నడిపిస్తున్నారు. ఇక్కడి దవాఖానకు వెంటనే పక్కా భవనం నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలందించాలి.

– శిగ రవి, జాజిరెడ్డిగూడెం

గతంలోనే ప్రతిపాదనలు



మేజర్ గ్రామ పంచాయతీ అయిన జాజిరెడ్డిగూడెంలో పల్లె దవాఖాన భవనం శిథిలం కావడంతో గతంలోనే కొత్త భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావాల్సి ఉంది. పల్లె దవాఖానను ప్రస్తుతం ఓ గదిలో నడిపిస్తున్నాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా వైద్య సేవలందిస్తున్నాం.

– డాక్టర్ చిలుకూరి మణిదీప్, మండల వైద్యాధికారి

మహాలక్ష్మీదేవి ఆలయ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న భక్తులు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని తొగర్రాయి శివారులో గల మరకత మహాలక్ష్మీదేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని తీరొక్క పూలతో అలంకరించారు. అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, చూర్ణోత్సవం, వసంతోత్సవం, అభిషేకాలు, చక్రస్నానం, పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. స్థానికులతో పాటు కోదాడ పట్టణం, మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలెబోయిన వెంకయ్య, యాదా ఉపేందర్‌రావు, గుండపునేని ప్రభాకర్‌రావు, వీరబాబు, బుడిగం నానీ, కొండల్‌రావు, వీరస్వామి, తేరళ, మోహన్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్‌కు మంత్రి ఉత్తమ్ పరామర్శ

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, బూరుగడ్డ మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ మాతృమూర్తి నాగలక్ష్మి ఇటీవల మృతి చెందారు. మంగళవారం రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బూరుగడ్డలో అరుణ్‌కుమార్‌ను పరామర్శించారు. నాగలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రాధికాఅరుణ్‌కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు, నిర్వాహకులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గల అభయాంజనేయస్వామి గుడిలో మంగళవారం వజ్రాల వెంకట తరుణ్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జూన్ 1న హనుమాన్ జయంతి, ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అమరలింగాచారి, మెలోన్‌రామ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకురి అంజయ్య, కోట తిరపతయ్య, హనుమంతరావు, కృష్ణమూర్తి, సత్యం, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున గల అభయాంజనేయస్వామి, బస్టాండ్ సెంటర్‌లో గల వీరాంజనేయ స్వామి ఆలయాల్లో మంగళవారం దాతల సహకారంలో ఆలయ కమిటీల సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానాన్ని ఎంపీడీఓ గిరిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రంలో మూడోసారి బీజేపీదే అధికారం

నడిగూడెం : కేంద్రంలో మూడోసారి బీజేపీదే అధికారం అని పార్లమెంటు ఎన్నికల బీజేపీ నడిగూడెం మండల ఇన్‌చార్జ్ బండారు కవిత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో నిర్వహించిన ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లలో బీజేపీ గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, మండల మాజీ అధ్యక్షుడు రొండ్ల శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షుడు లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు బండారు శోభారాణి, వీరబాబు, పాపయ్య, రామకృష్ణ, గుర్వయ్య, రౌతు కళ్యాణ్, కాసాని లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలోని శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం క్షేత్రపాలకుడికి ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈఓ వెంకటచలపతి, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.